LVPEI

So that all may see

L V Prasad Eye Institute

**పత్రికా ప్రకటన**

## ప్రపంచ నేత్రనిధి సింపోజియంలో
## గ్లోబల్ అలియన్స్ ఆఫ్ ఐ బ్యాంక్ అసోసియేషన్స్ ప్రారంభ జాతీయ పురస్కారం
## గెలుచుకున్న ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఎల్విపిఇఐ సుస్థిరమైన నేత్రనిధి వ్యవస్థ మరియు దేశంలో కార్నియా అంధత్వ దిశలో సంస్థ చేసిన కృషికి గుర్తింపు

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) సుస్థిరమైన నేత్రనిధి వ్యవస్థ మరియు దేశంలో కార్నియా అంధత్వాన్ని ఉద్దేశిస్తూ నేత్రనిధిద్వారా చేసిన కృషికి గుర్తింపుగా జిఏఈబిఏ ప్రారంభ జాతీయ పురస్కారంచే గౌరవించబడ్డది. నేత్రనిధి క్షేత్ర విజయాలను జరుపుకోవడానికి అంకితమైన పురస్కారాన్ని ప్రపంచ నేత్రనిధి సింపోజియంలో ప్రకటించారు. గ్లోబల్ అలియన్స్ ఆఫ్ ఐ బ్యాంక్ అసోసియేషన్స్ (జిఏఈబిఏ) ఈ పురస్కారాన్ని అందించడం ఇది మొట్టమొదటిసారి.

ఒక ప్రపంచవ్యాప్త అభ్యర్థుల సమూహంనుంచి నేత్రనిధిని ప్రోత్సహించడంలో సంస్థ గణనీయమైన విజయాలకు, సహకరించడానికి సానుకూలత మరియు కార్నియా ప్రక్రియ మెరుగుదలకు, తద్వారా దేశంలో రోగి సంరక్షణకు చేసిన కృషికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఒక స్వతంత్ర అంతర్జాతీయ సమతుల్యుల బృందంచే ఎంపిక చేయబడింది. సంస్థ అసామాన్య నాయకత్వం, నేత్రనిధిలో అత్యుత్తమ ఆచరణలు, సహకరించడంలో సానుకూలత మరియు దేశంలోని మరియు ఇతర అల్ప వనరులున్న దేశాలలోని నేత్రనిధులకు శిక్షణ మరియు మద్దతునివ్వడానికి నిబద్ధతలను ఈ బృందం ఎల్విపిఇఐని గుర్తించిందికూడా

ఈ విజయాన్ని పురస్కరించుకుని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో సీనియర్ కార్నియా ఫాకల్టీ మరియు రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి వైద్య డైరెక్టర్, డా సునీతా చౌరాసియా మాట్లాడుతూ "నేత్రనిధి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో ఒక అంతర్భాగం. ఈ పురస్కారాన్ని మేము వినమ్రంగా స్వీకరిస్తున్నాము. ఈ గౌరవానికి మేము జిఏఈబిఏకి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. ఈ అపురూపమైన ప్రయాణాన్ని సంభవం చేసిన మా కార్నియా దాతల కుటుంబాలకు, భాగస్వామ్య ఆసుపత్రులకు, మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా మద్దతుదార్లకు ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నాము. భారతదేశంలో మరియు ప్రపంచంలో కార్నియా అంధత్వాన్ని తగ్గించే దిశలో మేము సహకరించడాన్ని కొనసాగిస్తాము మరియు నిరంతరంగా కృషి చేస్తాము" అన్నారు.

ప్రారంభమయినప్పటినుంచీ ఎల్విపిఇఐ నేత్రనిధి వ్యవస్థ 1,19,279 కు పైగా కార్నియాలను సేకరించింది మరియు 69,964 కార్నియాలను ఎల్విపిఇఐ వ్యవస్థలోని మరియు దేశమంతటిలోని సర్జన్లకు పంపిణీ చేసింది. నేత్రనిధిలో

L V Prasad Eye Institute

So that all may see

ఎల్వీపిఇఐ అనేక గణనీయమైన మైలురాళ్లను సాధించింది. గత సంవత్సరంలో భారతదేశంలో పంపిణీ అయిన మొత్తం కార్నియాలలో 40% అందించింది. గత కొద్ది సంవత్సరాలుగా, హాన్స్ ఫౌండేషన్ మరియు టాటా ట్రస్టుల భాగస్వామ్యంతో ఋషీకేష్, గువహాతీ మరియు వారణాసిలలో మూడు నేత్రనిధులను స్థాపించింది. దేశంలో కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలకు నిరీక్షణా సమయాన్ని తగ్గించడానికి, అవి అత్యవసరమైన ఇతర రాష్ట్రాలలో నేత్రనిధులు స్థాపించడంపై ఎల్వీపిఇఐ ఇప్పుడు దృష్టి కేంద్రీకరిస్తున్నది.

ఎల్వీపిఇఐ హైదరాబాద్ ప్రాంగణంలోని రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి (ఆర్ఐఈబి) 1989లో స్థాపించబడినది. ఇది ఎల్వీపిఇఐ నేత్రనిధి వ్యవస్థలో మొట్టమొదటి నేత్రనిధి. ప్రారంభమయినప్పటినుంచీ ఆర్ఐఈబి ఎల్వీపిఇఐ వ్యవస్థ కేంద్రాలు మరియు దేశవ్యాప్తంగా ఇతర కంటి ఆసుపత్రులలో తమ మార్పిడి చేయగల కార్నియాల పంపిణీని వేగంగా వృద్ధిచేస్తూ, అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను స్థిరపరచడం మరియు నూతన రీతులపై దృష్టి కేంద్రీకరించింది. ఆర్ఐఈబి ప్రస్తుతం నేత్రనిధి నిర్వహణలో ఒక ప్రధాన అంతర్జాతీయ వనరుల కేంద్రంగా మరియు అత్యుత్తమ శ్రేణి కేంద్రంగా రూపొందింది. నేత్రనిధి సిబ్బంది మరియు పరిశోధనలో ఇది ప్రధాన శిక్షణా కేంద్రాలలో ఒకటికూడా. భారతదేశంలోని ఎల్వీపిఇఐ తృతీయ శ్రేణి నేత్ర సంరక్షణా సౌకర్యాలలో మరో మూడు నేత్రనిధులుకూడా ఉన్నాయి – విశాఖపట్నం ప్రాంగణంలో మొహిసిన్ నేత్రనిధి, భుబనేశ్వర్ ప్రాంగణంలో దృష్టి దాన్ నేత్రనిధి, మరియు విజయవాడ ప్రాంగణంలో టికెఈబి,

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్వీపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్వీపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 260+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్వీపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.